




# ఈకాలం
THE HONEST TELUGU DAILY








బుధవారం 21-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :82 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


# నితిన్ నబీన్ నా బాస్..

## ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



- **కొత్త బాస్:** భాజపా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ ఇప్పుడు తనకు 'బాస్' అని, తాను ఒక సాధారణ పార్టీ కార్యకర్తనని ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- **ప్రజాస్వామ్య విలువలు:** భాజపాలో ఒక సామాన్య కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడిగా ఎదగగలరని, పార్టీలో నిర్ణయాలన్నీ ప్రజాస్వామ్యయుతంగానే జరుగుతాయని మోదీ పేర్కొన్నారు.
- **లక్ష్యం ఒక్కటే:** నాయకత్వం మారినా పార్టీ గమ్యం మారదని, దేశ సేవ మరియు ప్రజా సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

భాజపా జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి' అని మోదీ అన్నారు.

కమల దళపతిగా నితిన్ నబీన్

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు.

## ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం: బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం

కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లయ్ విభాగంలో రూ.366 కోట్ల మేర అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి.




2లో

## వివేకా హత్య కేసు.. తదుపరి దర్యాప్తు అవసరముందా? లేదా?: సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



2లో

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ?9 లక్షల కోట్లు ఆవిరి



2లో

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి.

## గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే: మంత్రి అనగాని



2లో

అమరావతి: కూటమి ప్రభుత్వ హయంలో పూర్తి కచ్చితత్వంతో రీసర్వే 2.0 చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

## సంక్రాంతి రద్దీ.. ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు




2లో


అమరావతి: ఆదాయార్జనలో ఏపీఎస్ ఆర్టీసీ సరికొత్త రికార్డు నెలకొల్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో జనవరి 19న ఒక్కరోజే సంస్థకు రూ.27.68 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్స్

దావోస్: దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఇజ్రాయెల్ ఇన్నొవేషన్ అథరిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్‌తో భేటీ అయ్యారు. ఏఐ, హెల్త్‌టెక్, అగ్రి-టెక్, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వనున్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పైలట్ ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇజ్రాయిలీ ప్రతినిధుల భేటీలో సీఎంతోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## సిట్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. కొద్దిసేపటి క్రితం జూబ్లీహిల్స్ పీఎస్‌కు ఆయన చేరుకున్నారు. హరీశ్‌రావు వెంట న్యాయవాదులను పీఎస్ లోపలికి పోలీసులు అనుమతించలేదు. పోలీస్‌స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని హరీశ్‌రావుకు సోమవారం సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయన జిల్లా పర్యటనలో ఉండటంతో సిట్ సిబ్బంది నోటీసులను కోకాపేటలోని ఆయన ఇంట్లో ఇచ్చి వెళ్లారు.

పేజి 2లో

# సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు.**



2లో

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

**మదర్ ఆఫ్ ఆల్ డీల్స్: ఈయూ చీఫ్**



భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఆ డీల్ దాదాపు ఖరారయ్యే దశలో ఉంది. దీనిని ఉద్దేశించి యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉంది. మనం చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తారు. దీనివల్ల కోట్లాదిమంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి-దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుంది. ఇది ప్రపంచ జీడీపీలో 25శాతానికి సమానం" అని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఉర్సులా వెల్లడించారు.వచ్చే వారం ఆమె భారత్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి.

2లో

# సంపాదకీయం

## విధాన వైకల్యాలలో భారత దౌత్యనీతి

భారత విదేశాంగ విధానం ఎవరి పర్యవేక్షణలో అమలు అవుతున్నది? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్ఫుటంగా వ్యక్తీకరించడంలో, గట్టిగా సమర్థించడంలో ప్రభావదాయక పాత్ర నిర్వహిస్తోన్న విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నది ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా కనిపిస్తోంది. అయితే సౌత్ బ్లాక్ (విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నెలవు) విధానాలను నిర్ణయిస్తున్నది, నిర్దేశిస్తున్నది ఎవరు అని జైశంకర్ సైతం ఆశ్చర్యపోక తప్పని పరిణామాలు సంభవిస్తున్న రోజులివి. బంగ్లాదేశ్‌తో సంబంధాల విషయంలో నెలకొన్న దౌత్యపరమైన గందరగోళ పరిస్థితులే అందుకొక తాజా నిదర్శనం.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియాకు నివాళులర్పించేందుకు జైశంకర్ 2025 డిసెంబర్ 31న ఢాకా వెళ్లారు. ఖలీదా మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ఒక వ్యక్తిగత లేఖను ఆమె కుమారుడు తారిక్ రెహమాన్‌కు జైశంకర్ అందజేశారు. బంగ్లాదేశ్ భావి ప్రధాని అని అందరూ విశ్వసిస్తున్న తారిక్ రెహమాన్‌తో జైశంకర్ కరచాలనం చూస్తే, క్షణించిన భారత్--బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించాయి. ఇది జరిగిన రెండు రోజులకే బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తాను కాంట్రాక్ట్ తీసుకున్న క్రీడాకారుల జాబితా నుంచి తొలగించాలని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)ను భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశించింది. ఆ ప్రైవేట్ ఫ్రాంచైజీ మరో ఆలోచన చేయకుండా ఆ ఆదేశాన్ని శిరసావహించింది. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ప్రతిస్పందించింది. ముస్తాఫిజుర్ రెహమాన్ తొలగింపునకు నిరసనగా తాము టీ 20 మ్యాచ్‌లు భారత్‌లో ఆడబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ ప్రకటించింది.

సహజంగానే ఒక ప్రశ్న అనివార్యమవుతోంది: కేవలం 48 గంటల వ్యవధిలో--అత్యున్నత స్థాయి దౌత్య సమావేశం, ఒక క్రికెటర్‌ను లక్ష్యంగా చేసుకున్న ఒక నిష్కారణ నిర్ణయం తీసుకోవడానికి మధ్య ఏమి జరిగింది? బంగ్లాదేశ్ ఆగ్రహపూరిత ప్రతిస్పందనను ప్రేరేపించింది ఏమిటి? చోటుచేసుకున్న మార్పుకు కారణమేమిటి? అంటే, హిందూత్వ తీవ్రవాదులు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారోద్యమమేనని చెప్పక తప్పదు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢాకాలో ఎటువంటి రాజీ లేకుండా కఠిన వైఖరితో వ్యవహరించాలని మోదీ ప్రభుత్వాన్ని ఈ హిందూత్వ శక్తులు గట్టిగా డిమాండ్ చేశాయి. కేకేఆర్‌పై ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సంగీత్ సోమ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేకించి దాని యజమాని, బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్‌ను తీవ్రంగా తప్పుపట్టారు. ముస్తాఫిజుర్ రెహమాన్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్న షారుఖ్ ఖాన్‌ను 'దేశ ద్రోహి' అని సంగీత్ సోమ్ ఆరోపించారు. అయితే కేకేఆర్‌కు షారుఖ్ ఖాన్ ఒక్కడే యజమాని కాదని, ఇంకా ఇద్దరు యజమానులున్నారని, వారు బాలీవుడ్ నటి జూహీ చావ్లా, ఆమె భర్త జై మెహతా అనే విషయాన్ని సంగీత్ సోమ్ తెలివిగా విస్మరించారు. మీ పేరులో ఖాన్ అని ఉంటే చాలు హిందూత్వ తీవ్రవాదుల కోపావేశాలకు మీరు తప్పక లక్ష్యమవుతారు సుమా!

సాధారణ సమయాల్లో వివేచనాయుతమైన ప్రభుత్వం హిందూత్వ తీవ్రవాదుల వీరాలాపాలను విస్మరించి ఉండేది. అయితే 'న్యూ' ఇండియాలో ఈ అప్రధాన హిందూత్వ శక్తులే 'ప్రధాన స్రవంతి'గా భాసిల్లుతున్నాయి! విషపూరిత మతతత్వ రాజకీయాలకు వత్తాసునిస్తున్న ప్రభుత్వం, తనకు సంపూర్ణ మద్దతుదారులు అయిన సామాజిక మాధ్యమాలలో చెలరేగిపోయే సంఘ్ పరివార్ శ్రేణుల డిమాండ్లను విస్మరించలేదు. మరి ఈ సామాజిక మాధ్యమాలలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేయడం ఒక అవాంఛనీయ పరిణామం. అది చాలా ప్రమాదకరమైనది. విదేశాంగ విధానానికి ప్రధాన బాధ్యులలో ఒకరైన విదేశాంగ మంత్రి స్వయంగా ఢాకా వెళ్లి బాధ్యతాయుత నాయకులు, అధికారులతో చర్చలు జరపడాన్ని పరిగణనలోకి తీసుకోవల్సిన విషయం కాదన్నట్టుగా బీజేపీ మద్దతుదారులు వ్యవహరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రయోజనాల కోసం, మొరటు రాజకీయాలతో సంబంధంలేని ఒక క్రికెటర్‌తో సహా బంగ్లాదేశీయుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం సరైన విషయమేనా?

రాజకీయాల నుంచి క్రీడా రంగాన్ని వేరు చేయాలి. నిజమే. ఇదొక సర్వసాధారణమైన వాదన. అయితే భారత ఉపఖండంలో క్రీడలు, మరీ ముఖ్యంగా క్రికెట్ భారతీయ 'సాఫ్ట్ పవర్' (ఒక దేశ సంస్కృతి, రాజకీయాల, విదేశాంగ విధాన ప్రభావశీలత)కు స్పష్టమైన నిదర్శనంగా ఉన్నప్పుడు రాజకీయాల నుంచి క్రీడలను వేరు చేయడం అంత సులువు కాదు. ప్రపంచ క్రికెట్ వ్యవహారాలను, బీసీసీఐని నిర్దేశిస్తున్నది--అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్‌గా ఉన్న జై షా (కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు). క్రికెట్ జగత్తులో ఇప్పుడు ఆయనే మహా శక్తిమంతమైన వ్యక్తి. ఆసియా కప్ మ్యాచ్ ముగిసిన అనంతరం పాకిస్థానీ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు భారతీయ క్రికెటర్లు నిరాకరించడమైనా, బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ కాంట్రాక్టు రద్దు చేయడమైనా భారతీయ క్రికెట్ అధిపతుల మాటే తుదిమాట అన్నది స్పష్టమయింది. క్రికెట్ ప్రపంచంలో తనకు లభించిన 'సూపర్ పవర్' హోదాను భారత్ దుర్వినియోగం చేస్తోందని చెప్పి తీరాలి. భారత ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీ అలా వ్యవహరించడం గర్హనీయం. ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తొలగించాలన్న నిర్ణయం, ఐపీఎల్ బాధ్యులతో సంప్రదించిన తరువాత తీసుకున్నది కాదు. రాజకీయ నాయకత్వం తమకు జారీ చేసిన ఆదేశాన్ని ఎటువంటి ఆలోచన లేకుండా వెన్వెంటనే తీసుకున్నది అనడంలో సందేహం లేదు.

ఇది, మళ్లీ మనలను అసలు ప్రశ్న వద్దకు తీసుకువస్తుంది: భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తున్నది ఎవరు? అనుభవజ్ఞులైన దౌత్య అధికారులా? కేంద్ర హోం మంత్రి, బీజేపీ సంఘ్ పరివార్ శ్రేణులా? కెరీర్ దౌత్యవేత్తలు తమ విధుల నిర్వహణలో తరచూ క్లిష్ట పరిస్థితుల నెదుర్కోవడం కద్దు. అయితే ఓర్పు, నేర్పుతో వారు ఆ అననుకూలతలను అధిగమించి, విస్తృత వ్యూహాత్మక లక్ష్యాల పరిధిలో జాతీయ ప్రయోజనాలను కాపాడతారు. దౌత్యవేత్తలకు భిన్నంగా నాయకులు, వారి మద్దతుదారులు వ్యవహరిస్తారు. రాబోయే నెలల్లో అసోం, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## వివేకా హత్య కేసు.. తదుపరి దర్యాప్తు అవసరముందా? లేదా?: సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తు అవసరముందా?లేదా?అని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దర్యాప్తు అవసరముంటే ఎవరెవరిని విచారించాలో స్పష్టం చేయాలని ఆదేశించింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏయే అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని.. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని అనుకుంటున్నారో చెబితే దాన్ని పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 5కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ?9 లక్షల కోట్లు ఆవిరి

మొదటి పేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 83,207.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,246.18) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి.

కారణాలు ఇవీ..

ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.1 శాతం మేర పతనమైంది. విప్రో 3 శాతం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ షేర్లు 7 శాతం మేర క్షణించాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా ఆయా కంపెనీలు బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఐటీ కంపెనీల లాభాలపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ ఐటీ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

గ్రీన్‌లాండ్ విషయంలో తనకు సహకరించకుంటే టారిఫ్‌లు విధిస్తానని యూరోపియన్ యూనియన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో మళ్లీ టారిఫ్ వార్ భయాలు మార్కెట్లలో మొదలయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. విదేశీ మదుపర్ల వరుస అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఎఫ్‌ఐఐలు సోమవారం కూడా రూ.3263 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు.

## సిట్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

దాదాపు రెండేళ్లుగా జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అనేక మలుపులు తిరుగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు, వ్యాపారులు మొదలు జడ్జీల ఫోన్లనూ ట్యాప్ చేశారని, వాటికి సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లో 2024 మార్చిలో కేసు నమోదైంది. అనంతరం జరిగిన పరిణామాల్లో ట్యాపింగ్ వ్యవహారంలో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు విదేశాలకు పారిపోవడంతో దర్యాప్తునకు ఆటంకం ఏర్పడింది. మిగతా నిందితులను అరెస్టు చేసినప్పటికీ ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో చాలాకాలంపాటు దర్యాపు నిలిచిపోయింది. గత జూన్‌లో ప్రభాకర్‌రావు హైదరాబాద్ రావడంతో దర్యాప్తు ఊపందుకుంది.

## యూఏఈ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం




చంద్రబాబు.. యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు.

## 12వేల మంది పోలీసులు.. 72 గంటలు: గ్యాంగ్‌స్టర్లపై 'ఆపరేషన్ ప్రహార్'

గ్యాంగ్‌స్టర్లు, సంస్థాగత నేరముఠాలపై పంజాబ్ (ాబఅయిఖఎ ాశీశ్రీఅఎవ) ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ ప్రహార్' (ాజూవతీఫ్అశీఅ్రాతీఖ్షుఖతీ) పేరుతో 72 గంటల పాటు దాదాపు 12 వేలమంది సిబ్బందితో విస్తృత స్థాయి ఆపరేషన్ ప్రారంభించినట్లు పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. దాదాపు 1,200 మంది అనుమానితులను లక్ష్యంగా చేసుకుని, 2 వేల ప్రదేశాలలో దాడులు నిర్వహిస్తున్నామని డీజీపీ వెల్లడించారు. తమ నిఘా వర్గాలు అందించిన సమాచారంతో ఈ సిండికేట్ల నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంజాబ్‌ను పూర్తిగా నేర రహితంగా మార్చాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్‌లో పెరుగుతోన్న గ్యాంగ్‌స్టర్ సంస్కృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాలను నిర్మూలించాలని.. ప్రజా భద్రతకు ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు 'ఆపరేషన్ ప్రహార్'ను చేపట్టారు.

## క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పండి..

మొదటి పేజీ తరువాయి

దావోస్: దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొంటున్నారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఏబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థమస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

మొదటి పేజీ తరువాయి

గ్రీన్‌లాండ్ విషయంలో తమ పెద్దన్న అమెరికాతో ఐరోపా దేశాలకు విభేదాలు తలెత్తాయి. నాటో మిత్ర దేశాలని కూడా చూడకుండా ట్రంప్ సుంకాలు విధించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని 7 దేశాలు ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, బ్రిటన్ (ఈయూ సభ్యదేశం కాదు) పై ట్రంప్ 10 శాతం అదనపు సుంకాలను ప్రకటించారు. ఇవి ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. అప్పటికీ దిగిరాకపోతే జూన్ నుంచి ఆ సుంకాలను 25శాతానికి పెంచుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఉర్సులా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మూడు దశల్లో 2,097 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని.. నాలుగో దశలో 1,613 గ్రామాల్లో కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రైతుల సంపూర్ణ భాగస్వామ్యంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే కాలాన్ని 90 రోజుల నుంచి 143 రోజులకు పెంచామని చెప్పారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వే అంతా తప్పుల తడకలే అని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి గత ప్రభుత్వ రీసర్వేపై 7.5 లక్షల ఫిర్యాదులు అందాయని తెలిపారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌లో రియల్ టైమ్ డేటా కనపడడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వ క్యూఆర్ కోడ్‌లో రియల్ టైమ్ డేటాతో పాటు నావిగేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం: బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం

మొదటి పేజీ తరువాయి

దీనికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా మరికొన్ని వివరాలు వెల్లడించింది. ఈ విభాగంలో సిబ్బంది బదిలీల సందర్భంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఒక్కో పోస్ట్‌కు రూ.7లక్షల నుంచి రూ.కోటి వరకు లంచాలు తీసుకున్నారంటూ తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాసింది.


340 మంది అధికారుల బదిలీలు-పోస్టింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది . ఈ లంచం డబ్బును రియల్ ఎస్టేట్, విదేశాల్లో ఆస్తుల కొనుగోలు, గోల్డ్ బులియన్‌లో పెట్టుబడుల కోసం ఉపయోగించినట్లు లేఖలో ప్రస్తావించింది. 2025 ఏప్రిల్‌లో బ్యాంకు మోసం కేసులో దర్యాప్తు సందర్భంగా ఈ అవకతవకలు బయటకువచ్చాయని వెల్లడించింది. ఈ క్రమంలో తమిళనాడు మంత్రి కె ఎన్ నెహ్రూ, ఆయనతో సంబంధం ఉన్న కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయి. లంచాలు తీసుకునే సమయంలో జరిగిన వాట్సప్ చాట్స్, కొన్ని పత్రాలు, ఫొటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా రాసిన లేఖలో పేర్కొంది. మంత్రి, ఇతరులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈడీ చెన్నై జోనల్ ఆఫీస్ నుంచి చీఫ్ సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (ఐవాూజ)కు లేఖలు వెళ్లాయి. గతంలోనూ ఈ అవినీతి వ్యవహారంలో మంత్రి పేరును ప్రస్తావిస్తూ తమిళనాడు ప్రభుత్వానికి ఈడీ లేఖలు రాసింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. ఈ ఆరోపణలను తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని వెల్లడించారు.

## మూడేళ్ల క్రితమే శిక్ష పూర్తి..విడుదల చేయకపోవడంతో పాక్‌లో భారతీయుడి మృతి

మూడేళ్ల క్రితమే శిక్ష పూర్తయినా పాకిస్థాన్ జైల్లోనే మగ్గిపోయి ఓ భారతీయ మత్స్యకారుడు మృతి చెందాడు. గుజరాత్‌కు చెందిన ఓ జాలరి 2022లో చేపల వేటకు వెళ్లి.. అనుకోకుండా పాక్ జలాల్లోకి ప్రవేశించాడు. దీంతో అక్కడి అధికారులు కరాచీలోని మలీర్ జైల్లో బంధించారు. అతడి జాతీయత ధ్రువీకరణ పూర్తికావడంతోపాటు అదే ఏడాది శిక్ష కూడా ముగిసింది. అయినప్పటికీ.. విడుదల చేయలేదు.

## సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు. ఇది సిట్ విచారణ కాదని.. పిచ్చి విచారణ అని వ్యాఖ్యానించారు. సిట్ విచారణకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరైన నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు నెరవేర్చలేక నిలదీసిన వారిపై కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# భూ సమస్యలు భూ పరిష్కరించక పోతే మరొక పోరాటం తప్పదు... ఎంపీ ఈటెల రాజేందర్

- ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా భూ సమస్యలు ఎక్కడి వక్కడే..?
- రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలి
- టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు





కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో రైతుల భూ సమస్యలు పరిష్కారం కావటం లేదని భూ సమస్యలు పరిష్కారం కాకపోతే మరో యుద్ధం అని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్, సోషల్ మీడియా ఫోరం ఆధ్వర్యం లో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన భూ భారతీ సమస్యల పరిష్కారం కోసమే వివిధ రాజకీయ పార్టీ లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా యన మాట్లాడుతూ రైతు భూ సమస్యలు పరిష్కారం చేయపోవటనికి కారణం ప్రభుత్వల చేర్యాలే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తే రైతుల భూముల సమస్యలుశీడనివన్నారు. ధరణి భూభారతి లు తెచ్చిన ఎక్కడ వేసిన గోగ్గడి అక్కడే అనే చేదానంగా భూ భారతి తయారైశీదని పేర్కొన్నారు. అనంతరం ఎం ఎల్ సి ప్రొపెసర్ కోదండ రామ్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసశీ ప్రభుత్వం నిర్థిష్ట మైన ప్రణాళికలు తయారు చేసిందని, సాంకేతిక సమస్యలు పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికార యంత్రాంగం పేదలపై భారం మోపుతూ, భూ హక్కులను హరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు.ధరణి -- భూ భారతి పేర్లు మారాయి కానీ భూ సమస్యలు మారలేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వ కాలంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ వల్ల భూ సమస్యలు తీవ్రరూపం దాల్చాయని, అదే విధానాన్ని స్వల్ప మార్పులతో భూ భారతి పేరుతో కొనసాగించడం వల్ల సమస్యలు మరింత పరిష్కారం కాకుండా పోయాయి అని కప్పర ప్రసాద్ తెలిపారు. భూ భారతి అమల్లోకి వచ్చినప్పటికీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఇప్పటికీ స్పష్టమైన పరిష్కారం కనిపించడంలేదన్నారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలపై ఆర్డీఓ స్థాయి వరకు అప్పీల్ చేసినా, సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ వ్యవస్థలో స్పష్టత లేకపోవడం, నిర్ణయాలలో జాప్యం, అధికారుల నిర్లక్ష్యం రైతులను నిరాశకు గురిచేస్తోందన్నారు.భూ హక్కుల హరణ -- ప్రమాదకర ధోరణి తయారవుతుశీదన్నారు. భూ హక్కులను హరించే తత్వం రాష్ట్రంలో ప్రమాదకరంగా పెరుగుతోందని ఆయన హెచ్చరించారు.సాధా బై నామాలు సరిచేయక పోవడం వల్ల వేలాది మంది రైతులు తమ సొంత భూముల కే పరాయి వారిగా మారుతున్నారని తెలిపారు. కేసీఆర్ రేవంత్ పాలనలో రైతులకు నష్టమే జరిగిందన్నారుపాలకులు మారినా రైతుల తలరాతలు మారడం లేదన్నారు. కేసీఆర్ నిరంకుశ పాలన విధానాలే నేటి భూ సమస్యలకు మూల కారణమని కప్పర ప్రసాద్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా మధ్య తరగతి, చిన్న రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. శాసనసభలో రైతు సమస్యలకు స్థానం లేదన్నారు. రైతుల భూ సమస్యలను శాసనసభలో చర్చకు తీసుకురావడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. భూ భారతి పై ఏర్పాటు చేశామని చెప్పిన రాష్ట్ర అధ్యయన కమిటీ నివేదిక ఇప్పటికీ బయటకు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.నేడు బ్యూరోక్రాటిక్ వ్యవస్థే అడ్డంకి మారిశీదన్నారు. నేడు కలెక్టర్లు, ఆర్డీఓ లకు భూ భారతి స్పష్టత లేకపోవడం పాలన లోపాన్ని స్పష్టంగా చూపుతోందని తెలిపారు. రెవెన్యూ శాఖలో అవినీతికి పాల్పడుతున్న అధికారులు ఉన్నప్పటికీ, వారిపై చర్యలు లేకపోవడం ప్రభుత్వ వైఖరిని ప్రశ్నార్థకంగా మారు తుందని పేర్కొన్నారు. నవీన్ మిట్టల్ వంటి అవినీతి అధికారులను రెవెన్యూ శాఖ నుంచి తొలగించకపోవడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.నేటికీ 30 లక్షల రైతుల భూములకు రిజిస్ట్రేషన్ కావడం లేదన్నారు. అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు.భూ భారతి వ్యవస్థ రైతులకు న్యాయం చేయడానికి కాకుండా, భూములను డిస్ప్లే కోసం డిస్పోజ్ చేయడానికి వీలు లేదు అన్నట్టుగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రద్దు చేసి, రైతుల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి రైట్ ఫర్ సర్వీస్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి టైమ్ బౌండ్ విధానం తీసుకురావాలి ప్రతి గ్రామంలో గ్రామ సదస్సులు నిర్వహించాలి టెక్నాలజీలో మార్పులు తీసుకువచ్చి, రైతులకు అనుకూలంగా వ్యవస్థను రూపొందించాలన్నారు. విలేజ్ అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థను తిరిగి బలోపేతం చేయాలని పేర్కొన్నారు. భూ సమస్యలు పరిష్కారం కాకపోతే రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రంలో మరోసారి ఉద్యమాలు, విప్లవాలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని, అది విస్మరించితే ప్రజలే సరైన సమాధానం చెబుతారని కప్పర ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, టీజేయు రాష్ట్ర నాయకులు గంద్ర నరేందర్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గిరి, సిద్దిపేట జిల్లా కోశాధికారి తూర్పుంటి శ్రీను, సంగారెడ్డి జిల్లా నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



గత వారం రోజుల క్రితం ప్రజ్ఞాపూర్ లో బస్సు ప్రమాదానికి గురైన ఇసుక లారీ డ్రైవర్ కుమ్మరి స్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం రూ36000/- లు చేస్తున్న డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ ( సిఐటియు ) ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది అధ్యక్షులు శ్రీను మాట్లాడుతూ స్వామి ప్రస్తుతం కోమలో ఉన్నాడని త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు, వైద్యం అవసరాల నిమిత్తం డ్రైవర్ల నుండి విరాళాలు సేకరించి ఇవ్వడం జరిగిందని అన్నారు. డ్రైవర్లకు ప్రమాద భద్రత పొంచి ఉందని ప్రభుత్వం సంక్షేమ చట్టం చేయాలని ప్రత్యేక బీమా సదుపాయం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు రమేష్ రాజు గౌస్ నరేష్ పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డులో మున్సిపల్ కార్పొరేషన్ విలీనం చేయాలి

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ రిలే నిరాహార దీక్ష




కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరహార దీక్ష చేపట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి పిసిసి మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వి. హన్మంతరావు దీక్షా స్థలికి వచ్చి సంఘీభావం తెలిపారు.తన దీక్షకు సంఘీభావం తెలిపిన వి .హన్మంతరావు కి ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# కార్యకర్తలు లేనిదే పార్టీ లేదు

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్



కార్యకర్తలు కష్టపడితే నే పార్టీ బతుకుతుందని , కార్యకర్తలు లేకపోతే ఏ పార్టీ కూడా మనుగడ సాగించదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుంది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ భవిష్యత్ లో పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబాలకు చేరేలా కృషి చేయాలనీ కోరారు. మంగళవారం భువనగిరి వెళుండగా మార్గమధ్యలో జగదేవపూర్ లో కొద్దిసేపు ఆగి కార్యకర్తలతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రతన్, పైస స్వామి,రమేశ్, సాయిలు, బాల పోచయ్య, విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు .

# ఖాజా నగర్ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైట్లు మరియు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫినిసింగ్ లు నిర్మించాలని కాలనీ వాసులు తెలుపగా, కార్పొరేటర్ సంబంధిత అధికారులను అదేధించి వెంటనే విద్యుత్ కు సంబందించిన సమస్యలను పరిష్కరించాలని తెలియచేసారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలియచేసారు.కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, కైసర్, ఖాజా, సుల్తాన్, ఫిరోజ్, ఎమ్.డి గౌస్, ఎస్.కె గౌస్, మెహబూబ్, నవాజ్, అక్బర్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎ.ఇ యుగంధర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూడెల్లి రామలింగేశ్వరునికి పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు

- దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న కూడెల్లి రామలింగేశ్వర స్వామి
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న దుబ్బాక మండలం కూడవెల్లి గ్రామంలోని కూడెల్లివాగు సమీపాన వెలిసిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామిని మంగళవారం నాడు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు దర్శించుకున్నారు ఆలయం అర్చకులు సాకేత్ శర్మ ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ ఇక్కడ శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించారని ప్రతీతి. అందుకే రామలింగేశ్వర క్షేత్రంగా భక్తులు పిలుస్తున్నారన్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా భక్తులు కోల్చుకుంటున్నారన్నారు. అనంతరం ఆలయం కమిటీ చైర్మన్ ఊషయ్యగారి రాజిరెడ్డి రామకోటి రామరాజును దేవాలయంలో ఘనంగా సన్మానించారు.

# మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేత



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని పని చేసుకుంటే కుటుంబ అవసరాలకు డబ్బులు వస్తాయని ఆశపడి తే గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. జీతాలు లేకపండగ పూట పస్తులు ఉండాల్సి వచ్చిందని అన్నారు సాంకేతికత కారణం పేరుతో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వేధించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. పట్టణంలో మురికివాడలు, రోడ్లను, మురికి కాలువల శుభ్రం చేస్తుంటే కార్మికుల పట్ల చులకన భావంతో వ్యవహరిస్తున్నారని అన్నారు . కార్మికులందరికీ ఈఎసచవతీతీచ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు వెంటనే వేతనాల సమస్య పరిష్కరించాలని లేనిచో విధులు బహిష్కరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు యాదగిరి కనుకయ్య కనుక రాజు సురేందర్ చంద్రం బాలస్వామి సాయిలు స్వామి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ తీవ్ర ఆగ్రహం..

**- రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్..**

పాతబస్తీలో ముస్లింలు విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు చెల్లించడం లేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ తీవ్రంగా ధ్వజ మెత్తారు. ఈ ఆరోపణలు ముస్లిం సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయని, ఎంపీ తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరొకసారి తమ నీచమైన రాజకీయ ఎత్తుగడలకు తెరలెపి మత విద్వేశాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధిపోందాలని ప్రయత్నిస్తున్న కోంద విశ్వేశ్వర్ రెడ్డి మరియు బిజెపి పార్టీ కుట్రలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుంది.జి హెచ్ ఎం సి జోన్ల మార్పుల పట్ల అభ్యంతరం తెలిపె హక్కు నికు ఉన్నది కాని చార్మినార్ జోన్లో ఉంటున్న మైనార్టీ సమాజాన్ని కించపరిచే హక్కు కోండాశవిశ్వేశ్వర్ రెడ్డికి లేదు అని తెలియజెస్తున్నమని తెలిపారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పాతబస్తీ ప్రజలు పన్నులు కట్టరనేది బీజేపీ ఎంపీ చేస్తున్న నిందలు అబద్ధమని కొట్టిపారేశారు. రికార్డులు పరిశీలిస్తే పాతబస్తీ నుంచి కూడా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోందని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక సమాజాన్ని కింద పరుచుతు ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు.ముస్లింలపై వివక్ష ఒక నిర్దిష్ట వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంపీ యొక్క వివక్షాపూరిత ధోరణికి అద్దం పడుతోందని విమర్శించారు. సమాజంలో మతపరమైన విభజన తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం సమాజం మనోభావాలను దెబ్బతీసినందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఒక ఎంపీగా అందరినీ సమానంగా చూడాల్సిన వ్యక్తి, ఇలా ఒక వర్గాన్ని కించపరచడం దురదృష్టకరం, బిజెపి నీచ రాజకీయాలకు నిదర్శనంఅని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే అభివృద్ధిపై చర్చించే సత్తా లేకనే బీజేపీ నేతలు ఇలాంటి మతపరమైన చిచ్చు పెడుతున్నారని అయాజ్ అహ్మద్ ఖాన్ విమర్శించారు. గంగా-జమున తెహజీబ్‌కు నిలయమైన హైదరాబాద్?లో శాంతిని దెబ్బతీయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం



చేశారు.ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ముస్లిం సమాజం తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని అయాజ్ అహ్మద్ ఖాన్ హెచ్చరించారు.

# పదో తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే ఒక సైంటిస్ట్ గా ఎదగాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం.ఆశిష్ సాంగ్వాన్ ..



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రోత్సాహం తో జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న 50 మంది బాలికలను అక్టోబర్ నెలలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేసి నెల్లూరు జిల్ల శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ పర్యటన కొరకు ఈనెల 28 తేదీన పంపించబడుతుంది వీరితోపాటు 30 మంది ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు పర్యటనకు పంపించబడుతుంది. ఇట్టి పర్యటనకు అవకాశం కల్పించిన డైరెక్టర్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ కి జిల్లా విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు కావలసిన రవాణా భోజన వసతులు ఉచితంగా కల్పించబడుతున్నాయి. ఈ నెల 29వ తేదీన ఐ.ఎస్.ఆర్.ఓ. సంస్థలోని లాంచింగ్ పాడు ఇతర విభాగాలను సందర్శించి తిరిగి 30వ తేదీన కామారెడ్డికి చేరుకోవడం జరుగుతుంది.ఈ పర్యటనకు శ్రియం సిద్ధిరాంరెడ్డి జిల్లా సైన్స్ అధికారి బాధ్యత వహిస్తారు.దీనికి సహకరించిన కలెక్టర్ కి కృతజ్ఞతాభివందనములు.

# అరైవ్ - అలైవ్ కార్యక్రమం లో ట్రాఫిక్ అండ్ రోడ్డు భద్రతా వారోత్సవాలు

**- సుమారు 40 మంది డ్రైవర్ల తో ట్రాఫిక్ అండ్ రోడ్డు భద్రతాలపై అవగాహన కల్పించారు..**
**- కీసర సిఐ ఆంజనేయులు**
**- జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ కె. శివ శంకర్**





జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీసర జంక్షన్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా మంగళవారం కీసర సిఐ ఆంజనేయులు, జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ శివ శంకర్ ఆధ్వర్యంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు ట్రాఫిక్ అండ్ రోడ్డు భద్రతా నియమాల గురించి ఈ క్రింది సూచనలను పాటించాలని వాటి గురించి క్షుణ్ణంగా వివరించారు. 1.ఎల్ అండ్ ఓ పోలీసుల సమన్వయంతో ఆటో డ్రైవర్లు, నిర్మాణ కార్మికులు, ప్రయాణికులకు ట్రాఫిక్ అండ్ రోడ్డు భద్రతా నియమాల గురించి ముఖ్యంగా డ్రంకెన్ డ్రైవింగ్ అండ్ పరిణామాలు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, మొబైల్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్ గురించి ట్రాఫిక్ అవగాహన కల్పించడం జరిగింది. 2.హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను అవసరమైన అన్ని పత్రాలను కలిగి ఉండాలని తెలియచేసాము. 3.ప్రమాదాలలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిణామాలు, సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 40 మంది డ్రైవర్లు పాల్గొని సూచనలను పాటించే విధాన్ని అవగతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర సిఐ ఆంజనేయులు, జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ శివ శంకర్, ఎసచవతీచ లు హరిప్రసాద్, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటరాముడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్..



మంగళవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాశీగ్వావన్ ఆధ్వర్యంలో అగ్రిఈరోజు జిల్లా పాలనాధికారి ఆశిష్ శాంగవాన్ ఆధ్వర్యంలో అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెకటర్ రెవెన్యూ విక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. వ్యవసాయ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలని కొరారు. చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెకటర్ రెవెన్యూ విక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలని కొరారు.

# మానసిక వికలాంగురాలిని గర్భవతిని చేసిన కేసులో వ్యక్తికి 10 సంవత్సరాల కఠినకారగార శిక్ష:

కొత్తగూడెం లీగల్ :: కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా కోర్టు లో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... 2022 ఫిబ్రవరి 10 న పాల్వంచ హమాలి కాలనీకి చెందిన ఆకుల చిన్నక్క మానసిక వికలాంగురాలు అయిన తన కూతుర్ని ఇంటి వద్దనే ఉంచి ప్రతిరోజు కూలి పనికి వెళ్ళేది. తన ఇంటి ముందు ఉండే ఆమె మరిది కూతురు శైలజ ఆయా గా పనిచేస్తుంది. ఆమె తన కూతుర్ని కొన్ని రోజులుగా నీరసంగా ఉండటం మరియు పొత్తికడుపు పెరగడం చూసి ఆయా ప్రెగ్నెన్సీ కిట్టు తెచ్చి పరీక్షించగా ప్రెగ్నెన్సీ పాజిటివ్ గా నిర్ధారణ అయిందని తన కూతురు మంగాను ఎవరు ఇలా చేశారని అడగగా తన కూతురు తనను వెంటబెట్టుకుని ఇంటింటికి వెళ్ళి అడుగు చుండగా హమాలి కాలనీ కి చెందిన పూనెం ప్రభాకర్ అనే వ్యక్తి తన కూతురు గుర్తుపట్టగా పూణెం ప్రభాకర్ నేనే తనతో శారీరకంగా కలిశానని చెప్పి అందరని తిట్టి మరోసారి తన ఇంటికి వస్తే చంపుతానని బెదిరించి పారిపోయినాడు అని పాల్వంచటౌన్ పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జే.ప్రవీణ్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి .సత్యనారాయణ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో 14 మంది సాక్షులను విచారించారు. పాల్వంచ హమాలి కాలనీ కి చెందిన పూనం ప్రభాకర్ పై నేర అభియోగము రుజువు కాగా వివిధ సెక్షన్ల క్రింద పది సంవత్సరాల కఠిన కారా గారా శిక్ష ఽ ఐదు వేల రూపాయలు జరిమానా ,మూడు నెలల కఠిన కారగార శిక్ష ,రెండు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మొత్తము శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పుచెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య కోర్టు లైజాన్ ఆఫీస ర్ ఎస్.వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. జే. రవి లు సహకరించారు

.........................

# అరైవ్..అలైవ్ కార్యక్రమానికి హెల్మెట్ల అందజేత..

**-రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి..హెల్మెట్ ను ధరించండి.. విలువైన ప్రాణాలను కాపాడుకోండి**
**-ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతో**
**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ రోజు పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్..అలైవ్ కార్యక్రమానికి కావలసిన హెల్మెట్లను ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర మరియు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి,ట్రాఫిక్ ఎసచవతీచ మహేష్ కి అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ. కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా రక్తదానం చేసిన రక్తదాతలకు ఇప్పటివరకు 2500 ల హెల్మెట్లను దాతల సహకారంతో అందజేయడం జరిగిందని,రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి హెల్మెట్ ను ధరించండి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రక్తదానంతో పాటుగా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు రానున్న రోజుల్లో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా మరిన్ని హెల్మెట్లను రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తామని తెలియజేశారు. రక్తదాన శిబిరాల నిర్వహించడమే కాకుండా హెల్మెట్లను అందజేస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

# మూడు చింతలపల్లి మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ చీరల పంపిణీ

మూడు చింతలపల్లి మున్సిపల్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినారు మూడు చింతలపల్లి మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ర్యాకల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడు చింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ హాజరై ఆయన చేతుల మీదుగా మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగ్రిపోతుల నర్సింలు, తుమ్ వేణుగోపాల్, మాజీ వార్డు సభ్యులు ర్యాకల రాజేంద్రప్రసాద్ గౌడ్,




హరిహర దేవాలయ డైరెక్టర్ మేడిపల్లి బాలరాజు, హరిబాబు పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149





ఈకాలం
THE HONEST TELUGU DAILY






# సీతక్కకు "బోరంచు" స్వాగతం!



ఈకాలం, ఆదిలాబాద్ : కేస్లాపూర్ నాగోబా దర్శనానికి మంగళవారం సాయంత్రం వచ్చిన రాష్ట్ర మంత్రి దనసరి సీతక్కను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వాగతం పలికారు. గుడి హత్నూర్ జాతీయ రహదారి దగ్గర కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్తో కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆసిఫుల్లా ఖాన్, గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శిలా, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు కరుణాకర్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# స్వయంఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

ఈకాలం, ఆదిలాబాద్ : పీఎంఈజీపీ ద్వారా స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద నార్నూర్ మండలం మాలేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 'మోడల్ కామన్ సర్వీస్ సెంటర్' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, డిజిటల్ ఇండియా సహకారంతో ఈ యూనిట్ను ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (భీంపూర్ శాఖ) సహకారంతో, స్థానిక లబ్దిదారు రేఖ రూ. 4.20 లక్షల వ్యయంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పగా, దీనికి ప్రభుత్వం నుండి రూ. 1.50 లక్షల సబ్సిడీ లభించిందని తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు,టిజిబి రీజినల్ మేనేజర్ గెర్మోజి నాయక్, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, సిఎస్ సి జిల్లా మేనేజర్ రాహుల్, సర్పంచ్ ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డుభద్రత అత్యవసరం!

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు



ఈకాలం, ఆదిలాబాద్ : ఇంటి నుంచి వాహనాలపై బయటకి వచ్చి మళ్లీ సురక్షితంగా ఇంటికి చేరుకునేందుకు ప్రతి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏఆర్ హెడ్ క్వార్టర్లో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎస్పీ అఖిల్ మహాజన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలిసి జిల్లా జడ్జీ ముఖ్య అతిథిగాహాజరయ్యారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజ్యలక్ష్మీ, ఏఎస్పీ మౌనిక, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజిరావ్ పాటిల్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సీఐలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సులో.. సీఓసీ ప్రతినిధులు!





ఈకాలం, ఆదిలాబాద్: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంగళ వారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పగిడి దరింపజేశారు. సీఓసీ అధ్యక్షుడు దినేష్ మాటోలియా, ప్రధాన కార్యదర్శులు మనోహర్ కుపాట్, తానాజి నిక్కమ్, కోశాధికారి సంతోష్ అగర్వాల్, సందీప్ భగడియ, సతీష్ మిట్టల్, పొద్దార్ తదితరులు పాల్గొన్నారు.